ప్రతి పల్లె అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కౌకుంట్లలో సీసీరోడ్ల పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

• దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఫిబ్రవరి 21: తెలంగాణలోని పట్టణాలతో పాటు ప్రతి పల్లెను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కౌకుంట్ల మండల కేంద్రంలోని 5వ వార్డులో జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్‌ఎంపీపీ సుజాతతో కలిసి నూతనంగా సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు అరవింద్‌కుమార్‌రెడ్డి, రాఘువేందర్‌రెడ్డి, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన జేడీఎం

వేరుశనగ ధర గురించి రైతులతో మాట్లాడుతున్న జేడీఎం శ్రీనివాస్, ఏడీ తిరుపతి

• రైతులకు మంచి ధర ఇవ్వాలని వ్యాపారులకు సూచన

జడ్చర్ల, ఫిబ్రవరి 21: జడ్చర్లలోని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌ను బుధవారం మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి వి.శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏడీ తిరుపతి సందర్శించారు. రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్లలో వేరుశనగ రైతుల ఆందోళనపై వ్యవసాయ శాఖ మంత్రి, మూడు జిల్లాలకు ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేశారు. వారు ఆయామార్కెట్‌లను సందర్శించి రైతులు, వ్యాపారులతో మాట్లాడి ధరల పెరుగుదల, తగ్గుదలతో పాటు ఇతర కారణాలను తెలుసుకోవడానికి మార్కెట్‌లను సందర్శిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌తో పాటు వ్యవసాయశాఖ ఏడీ తిరుపతి వచ్చారు. రైతులు, వ్యాపారులతో మాట్లాడారు. అమ్మకానికి వచ్చిన వేరుశనగను, తూకం వేయడాన్ని పరిశీలించారు. బుధవారం వేరుశనగకు ప్రభుత్వ మద్దతు ధర కంటే మంచి ధర లభిస్తుందని రైతులకు చెప్పారు. సిండికేట్‌గా మారకుండా రైతులకు మంచి ధర ఇవ్వాలని వ్యాపారులకు సూచించారు. వారివెంట జడ్చర్ల మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, ఏవో గోపినాథ్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలి

• పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

గండీడ్, ఫిబ్రవరి 21 : ప్రతిఒక్కరూ దైవభక్తికి అలవర్చుకోవాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెన్నాచేడ్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మీ వేంకటేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, నాయకులు రాములు, శరణప్ప, పులిందర్‌రెడ్డి, చిన్నయ్య, బాలవర్ధన్‌రెడ్డి, రామలింగం, నర్సిములు, రాఘువేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలి'

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 21 : ముస్లిం శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని శ్మశానవాటిక సంఘం అధ్యక్షుడు అన్వర్ పాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని వీరన్నపేటలో గల 929/2 సర్వేనంబర్‌లో ముస్లిం శ్మశానవాటిక కోసం ఆరున్నర ఎకరాల స్థలాన్ని కొన్నేండ్ల కిందట పట్టణానికి చెందిన ముస్లిం మతపెద్దలు కొన్నారన్నారు. ఆ స్థలాన్ని తమదంటూ కొందరు వివాదాలు సృష్టిస్తే న్యాయ స్థానాన్ని ఆశ్రయించామని చెప్పారు. మాకు తీర్పు అనుకూలంగా రావడంతో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నామన్నారు. ఆ స్థలాన్ని కాపాడాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డీఈవో కార్యాలయ స్థలంలో షాదీఖాన నిర్మాణం చేపట్టాలని, మినీ హౌజ్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు హఫీజ్‌ఇద్రీస్, అహ్మద్‌సనా, మతీన్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేది:21-02-2024

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, నా క్లయింటు బోయిని కవిత తండ్రి బోయిని కేశవులు, ఇం.నెం.2-86, వల్లూర్ గ్రామము, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, బాదేపల్లి గ్రామ శివారులో గల బ్లాక్ నెం.7లోని 33.38 Sq.yads (చదరపు గజాలు) విస్తీర్ణములో నిర్మించబడిన ఇం.నెం.7-76 ఇల్లుని 4237/2021 ద్వారా నా క్లయింట్ తల్లి గారైన కీ॥శే॥ బోయిని శాంతమ్మ భర్త బోయిని కేశవులు గారు కొని తన స్వాధీనంలో గలదు. ఇట్టి ప్లాట్‌పై సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.4237/2021 ఇప్పుడు నా క్లయింటు వద్ద లభ్యముగా లేదు. ఇట్టి విషయమై తగు చర్య నిమిత్తం సంబంధిత పోలీసు వారికి దరఖాస్తు ఇవ్వగా "Missing Certificate" ఇచ్చి యున్నారు. కావున తెలియజేయునది ఏమనగా, ఇట్టి భూమిపై ఎవరికైన వ్యక్తులు, సంస్థలు, ఏజెన్సీలు తదితరములు ఏమైనా అభ్యంతరాలు, హక్కులు, క్లెయిములు ఉన్నయెడల క్రింద చిరునామాలో (7) రోజులలో తమ అభ్యంతరాలను, హక్కులను తగు దస్తావేజులతో సంప్రదించగలరు. మరియు ఎవరికైన అట్టి దస్తావేజు దొరికినచో క్రింది చిరునామాలో ఇవ్వగలరు. భవిష్యత్తులో వచ్చు ఏదేని న్యాయపరమైన చిక్కులు, వివాదాలు నివారించుటకు ఇట్టి బహిరంగ ప్రకటన జారీ చేయనైనది.

పై కనబరచిన ప్లాటు యొక్క హద్దులు :

తూర్పు: శ్రీ బంగారయ్య గారి గృహము, **పడమర:** శ్రీమతి కొత్త లీలావతమ్మ గారి గృహము, **ఉత్తరము:** 1-6" శేరి మరియు బాలామణి గారి గృహము, **దక్షిణము :** జి.పి. రోడ్డు

శంకర్ నారాయణ ఝవార్, MBA, LL.B., న్యాయవాది. చంద్రా గార్డెన్ కమాన్ దగ్గర, బాదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా. ఫోన్ నెం.9849573451

బహిరంగ ప్రకటన

తేది:21-02-2024

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన రాళ్లబాయ్ చిన్ననర్సిములు తండ్రి జంగయ్య, నివాసము: ఇం.నెం. 17-90/ఎ, బండమీదిపల్లి గ్రామము, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గారి తరుపున జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము మరియు మున్సిపాలిటీ, జడ్చర్ల గ్రామ శివారులో సర్వే నెం. 291, ప్లాటు నెం.13 విస్తీర్ణము 150.00 చదరపు గజములు గల ప్లాటుకు యజమాని కె. శ్రీహరి తండ్రి రామయ్య, పై కనబరిచిన ప్లాటుకు సంబంధించిన యస్.ఆర్.ఓ జడ్చర్ల, లింక్ దస్తావేజు నెం. 1647/2006, **హద్దులు : తూర్పు:** ప్లాటు నెం.14, **పడమర:** ప్లాటు నెం.12లో మహమ్మద్ ఖాలీద్, **ఉత్తరం:** ప్లాటు నెం.16, **దక్షిణము:** 25'-00" రోడ్డు, సదరు దస్తావేజు నా క్లయింట్ బైక్ పై వెళ్ళుచుండగా పడిపోయినది. ఇట్టి దస్తావేజు ఎవరికైన దొరికినచో ఈ కింది చిరునామాలో ఇవ్వగలరు. భవిష్యత్తులో వచ్చే ఏదైన న్యాయపరమైన చిక్కులు వివాదాలు నివారించుటకు, ఇట్టి బహిరంగ ప్రకటన జారీ చేయనైనది.

నీరడి శివకుమార్ అడ్వకేట్ & నోటరి పద్మావతి కాలని, బాదేపల్లి, జడ్చర్ల మండలము మహబూబ్‌నగర్ జిల్లా. సెల్ నెం.9391151305

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.

NT-313897-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తాగునీటికి ఇబ్బంది రాకుండా చూడాలి

• ప్రత్యేక అధికారిని ఆదేశించిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

• కౌకుంట్లలో పంచాయతీ రికార్డుల పరిశీలన

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఫిబ్రవరి 21: వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశించారు. బుధవారం కౌకుంట్ల మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామంలో ఇబ్బందులపై కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అధికారి, కార్యదర్శులు ప్రతి రోజు సకాలంలో గ్రామానికి రావాలని, గ్రామం లో పారిశుధ్యలోపం లేకుండా, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఇండ్ల పన్నులు వసూలు చేసి, అభివృద్ధి పనులకు వాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, కార్యదర్శి చంద్రశేఖర్, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కౌకుంట్లలో పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

పీయూ డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఫలితాలను విడుదల చేస్తున్న ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, ఫిబ్రవరి 21 : పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ 1, 3, 5వ రెగ్యులర్/బ్యాక్‌లాగ్ 2023 ఫలితాలు బుధవారం పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ విడుదల చేశారు. ఒకటో సెమిస్టర్‌లో 21,743 మంది విద్యార్థులకు 6,794మంది ఉత్తీర్ణత సాధించగా, 7,085మంది ఫెయిల్ అయ్యారు. 3వ సెమిస్టర్‌లో 17,491మందికి 7,749 మంది ఉత్తీర్ణత సాధించగా, 4,511మంది ఫెయిల్ అయ్యారు. 5వ సెమిస్టర్‌లో 13,211 మంది విద్యార్థులకు 6,758 మంది ఉత్తీర్ణత సాధించగా, 1,436 మంది ఫెయిలయ్యారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్, రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, పీజీ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, విజయలక్ష్మి, అరుంధతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పరీక్షల రీవాల్యువేషన్ కోసం ఈనెల 29 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు www.palamuruuniversity.comను సంప్రదించాలని కోరారు.

ఇసుక అనుమతులు రద్దు చేయాలి

మిడ్జిల్, ఫిబ్రవరి 21: మండలంలోని అయ్యవారిపల్లిలో సీజ్ చేసిన ఇసుక తరలింపు అనుమతులు రద్దు చేయాలని గ్రామస్తులు, రైతులు, నాయకులు ధర్నా నిర్వహించారు. బుధవారం గ్రామంలో మన ఊరు-మన ఇసుక అంటూ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పనుల పేరుతో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న సీఐ నాగార్జున, ఎస్సై ఆనంద్ గ్రామస్తులతో మాట్లాడారు. రైతులు ఆందోళన విరమించకపోవడంతో తాత్కాలికంగా ఇసుకను తరలించవద్దని సూచించారు. సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. దీంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ నాగార్జున

వేరుశనగ @ రూ.7,371

జడ్చర్ల, ఫిబ్రవరి 21: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు జోరుగా సాగాయి. బుధవారం మార్కెట్‌లో వేరుశనగకు అత్యధికంగా 7,371ధర పలికింది. 3,832క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి వచ్చింది. క్వింటా కనిష్ఠంగా రూ.4,611, మధ్యస్తంగా రూ.7,189పలికింది. కందులు క్వింటా గరిష్ఠంగా రూ.10,005, కనిష్ఠంగా రూ.9,500ధర పలికింది. అదేవిధంగా మార్కెట్‌కు 34క్వింటాళ్ల పత్తి అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.6,659 ధర పలికింది. అలాగే పెబ్బర్లు క్వింటా రూ.7,624ధర లభించింది.

జిన్నారంలో వైద్య శిబిరం

మరికల్, ఫిబ్రవరి 21 : మండలంలోని జిన్నారంలో బుధవారం మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ దవాఖాన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 500 మంది పరీక్ష లు చేయించుకున్నారు. అనంతరం యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కొరెడ్డి నిర్వాహకులు పదమ్మ, శేఖర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్లు మోహన్‌కృష్ణ, రాకేశ్, సాగర్, మక్బూల్, దత్తునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంసాన్‌పల్లిలో గురుపూజోత్సవం

ధన్వాడ, ఫిబ్రవరి 21 : మండలంలోని కంసాన్‌పల్లిలో బుధవారం దయానంద రాజయోగేంద్ర స్వామి పాదుక పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రాజయోగేంద్ర భక్త బృందం వెంకటన్న, వెంకట్‌రెడ్డి, పెద్దమల్లప్ప, లాల్‌బహదూర్ శాస్త్రీ, హన్మంతు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

అరటిపండ్ల లారీ బోల్తా

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 21: జడ్చర్ల మండలం గొల్లపల్లి శివారులోని లలితాంబిక తపోవనం వద్ద 44వ జాతీయ రహదారిపై బుధవారం అరటిపండ్ల లోడ్ లారీ బోల్తాపడింది. కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న అరటిపండ్ల లారీ అదుపు తపి బోల్తాపడింది. దీంతో లారీలోని డ్రైవర్, క్లీనర్‌కు స్వల్పగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జడ్చర్ల దవాఖానకు తరలించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రోడ్డుకు అడ్డంగా పడిన లారీని పక్కకు నెట్టివేయించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. లారీ నుంచి కింద పడిన అరటి గెలలను వాహనదారులు ఎత్తుకెళ్లారు.

కానిస్టేబుల్ శిక్షణ ప్రారంభం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 21 : నూతనంగా ఉద్యోగాలు సాధించిన 213 సివిల్ పోలీసులకు 9నెలల శిక్షణను మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ బుధవారం జడ్చర్లలోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో ప్రారంభించారు. అదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన పోలీసు కానిస్టేబుళ్లు శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలని సూచించారు. అనంతరం శిక్షణకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ రామారావు, ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, ఇండోర్, ఔట్‌డోర్ శిక్షణా సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి: పీఆర్‌టీయూ

నవాబ్‌పేట, ఫిబ్రవరి 21: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన తెలంగాణ పబ్లిక్ పాఠశాలలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోనే ఏర్పాటు చేసి, ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు ఎం.బాల్‌రాజ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలల్లో కనీస వసతుల కల్పనకు ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్‌రెడ్డి, సునీత తదితరులు ఉన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్‌కు అధికారం కల

• బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

దేవరకద్రలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

దేవరకద్ర, ఫిబ్రవరి 21: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కలలుగంటున్నదని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం బీజేపీ విజయ సంకల్పయాత్ర దేవరకద్రకు చేరిన సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర ప్రజల ప్రధాన సమస్య అయిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు ఎవరికైనా వచ్చాయా అని మహిళలను అడిగారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జితేందర్ రెడ్డి. శాంతి కుమార్, రావుల రవీందర్‌రెడ్డి, డోకూర్ పవన్‌కుమార్ రెడ్డి, ఎగ్గని నరసింహులు, శ్రీవర్ధన్‌రెడ్డి, కొండ ప్రశాంత్ రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

దేశాన్ని దోచుకోవడమే కాంగ్రెస్ నైజం

ధన్వాడ, /మరికల్, ఫిబ్రవరి 21 : దేశాన్ని దోచుకోవడమే కాంగ్రెస్ పార్టీ నైజమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం ధన్వాడ, మరికల్‌లో మాట్లాడారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ధన్వాడ నుంచి మరికల్‌కు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, నాగురావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత..

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 21 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీజేపీ బస్సుయాత్ర బుధవారం మహబూబ్‌నగర్ చేరుకున్నది. పిస్తా హౌజ్ నుంచి క్లాక్‌టవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయాలి

పాలమూరు, ఫిబ్రవరి 21: గ్రామీణ విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయాలని కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో బుధవారం హైదరాబాద్‌కు చెందిన ఐసీటీ అకాడమీ ఆధ్వర్యంలో జనవరి 23 నుంచి ఫిబ్రవరి 9వరకు బీఎఫ్‌ఎస్‌ఐ కోర్సు ద్వారా సాఫ్ట్ స్కిల్స్, బ్యాంకింగ్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారు. మొత్తం 63 మందికి గానూ 60మంది ఈ కోర్సులో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. ఈ మేరకు బీఎఫ్‌ఎస్‌ఐ సర్టిఫికెట్లను కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఐటీ, ఎంవోవోసీఎస్, ఎస్‌డబ్ల్యూఏవైఏఎం వేదికలుగా అందుబాటులో ఉన్న ఇతర సర్టిఫికెట్ కోర్సులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను సాధించాలని సూచించారు. కళాశాల న్యాక్ గ్రేడ్‌ను సాధించడానికి అధ్యాపకులు అందరూ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు.

మాట్లాడుతున్న కళాశాలల విద్య జాయింట్ డైరెక్టర్ రాజేందర్‌సింగ్

ఒకరోజు వర్క్‌షాప్..

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యతో జీవనోపాధి అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేందర్‌సింగ్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్ ఉన్నారు.

కొనసాగుతున్న వెంకన్న బ్రహ్మోత్సవాలు

పాలమూరు, ఫిబ్రవరి 21 : మమబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అంగరంగ వైభవంగా హంసవాహన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హంసవాహన సేవ నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, అర్చకులు

ఆకట్టుకున్న ఎల్లమ్మ నాటక ప్రదర్శన

ఊట్కూర్, ఫిబ్రవరి 21 : మండలంలోని బిజ్వారంలో బుధవారం రేణుక ఎల్లమ్మదేవి పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు రేణుక ఎల్లమ్మ ప్రదర్శనతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పంతులు జయరాములుతో పాటు కళాకారులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో కళాకారులు బాలకిష్టయ్య, పి.వెంకటేశ్, నర్సింహులు, రాజమూరి, మారుతి, రాఘవేంద్ర, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామికి గజవాహన సేవ

పాలమూరు, ఫిబ్రవరి 21 : జిల్లా కేంద్రంలోని సింహగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్వామివారికి ధ్వజారోహణం, గజవాహన సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చంద్రమౌళి, ఈవో రంగచార్యులు పాల్గొన్నారు.

గజవాహన సేవ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపన పూజలు

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 21 : నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన సందర్భంగా బుధవారం దాన దివాస కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలోని దండు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో పార్వతీ పరమేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విగ్రహాల ప్రతిష్ఠాపన రెండో రోజు హోమం తదితర పూజలు చేపట్టినట్లు పేర్కొన్నారు. 12మంది జంటలు పాల్గొని హోమం నిర్వహించారు. గురువారం నూతన విగ్రహాల ప్రతిష్ఠాపనతో ఉంటుందన్నారు.

పద్మశ్రీ కొండప్పకు సన్మానం

కొండప్పను సన్మానిస్తున్న దృశ్యం

దామరగిద్ద, ఫిబ్రవరి 21 : పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండప్పను భీష్మ ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రాజ్‌కుమార్‌రెడ్డి, బాలాజీ, తిప్పన్న, బీఆర్‌ఎస్ నాయకులు భీమయ్యగౌడ్, శెట్టి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు ఇంటర్ కీలకం

బాలానగర్, ఫిబ్రవరి 21: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఇంటర్ కీలకమని, ఈ క్రమంలో వారు లక్ష్యం దిశగా ఉన్నత విద్యనభ్యసించాలని డీఐఈవో శ్రీధర్‌సుమన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటర్, సెకండియర్ విద్యార్థులు వార్షిక ఫలితాల్లో ప్రతిభ చూపి, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

జింక్ లోపంతో వరిలో దిగుబడి తగ్గుదల

రాజాపూర్, ఫిబ్రవరి 21: యాసంగి వరి సాగులో దిగుబడి పెరగాలంటే రైతులు తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేందర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దొండ్లపల్లిలో రైతులు సాగు చేసిన వరి పంటలను పరిశీలించారు. కాండం తొలుచు పురుగు ఉధృతి వల్ల పంటనష్టం వస్తుందన్నారు. పంటలో జింక్ ధాతువు లోపం ఉంటే లీటర్ నీటికి 2గ్రాముల జింక్ సల్ఫేట్‌ను 5రోజుల వ్యవధిలో మూడుసార్లు పిచికారీ చేయాలని చెప్పారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

మహ్మదాబాద్, ఫిబ్రవరి 21 : మండలంలోని శేక్‌పల్లికి చెందిన అజీజ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. మహ్మదాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన స్నేహితులు విషయం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో చెన్నకేశవులు, వసీమ్, వెంకటయ్య, అంజిరెడ్డి, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం

రాజాపూర్, ఫిబ్రవరి 21: మండలంలోని దొండ్లపల్లికి చెందిన ఆంజనేయులు కూతురు రాజేశ్వరి వివాహానికి ఎంపీటీసీ అభిమన్యురెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళవారం అభిమన్యు యువసేన సభ్యులు వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులకు ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రంజిత్ గౌడ్, లింగం, రాములు, శశిధర్, నరేశ్, వంశీకృష్ణ యువసేన సభ్యులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 21 : పట్టణంలోని 6వ వార్డు శ్రీనివాసకాలనీ పంచముఖి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, ఎంఈ బస్వరాజ్, కౌన్సిలర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

చల్లంగా చూడు ఎల్లమ్మతల్లీ

మరికల్,ఫిబ్రవరి 21:ఎల్లమ్మతల్లీ చల్లంగ చూడమ్మా అంటూ బుధవారం మండలంలోని తీలేరులో కురుమ యాదవులు వేడుకున్నారు. బండారు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్లమ్మ ఆలయం వద్ద మేకను నిద్రపుచ్చి కల్లును నైవేద్యంగా సమర్పించారు. ఎక్లాస్‌పూర్ స్టేజీ వద్ద నర్సింహస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

'కాంప్లెక్స్ నిర్మాణంలో అవినీతి అవాస్తవం'

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 21 : సింగిల్‌విండో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో తనపై వస్తున్న అవినీతి ఆరోపణల్లో వాస్తవం లేదని నారాయణపేట సింగిల్‌విండో చైర్మన్ నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం సింగిల్‌విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరోపణలపై అధికారులకు రాతపూర్వకంగా వివరాలు అందజేశామన్నారు. నిబంధనల మేరకు తన తమ్ముడు కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాడన్నారు. కావాలనే కొందరు తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అవినీతి జరిగినట్లు రుజువైతే ఎలాంటి చర్యలకైనా సిద్ధమన్నారు.